# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**అనంతపురం, ఆగస్టు 04 నవభూమి :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు – 2025ను ఘనంగా నిర్వహించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు – 2025 పోస్టర్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 01వతేదీ నుండి 07 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలును జిల్లాలో నిర్వహించాలన్నారు. తల్లి పాలకు మద్దతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లి పాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దామన్నారు. తల్లి పాలు బిడ్డ హక్కు అని, తొలి టీకా, జీవితానికి కవచం – ఆరోగ్యభవితకు బలమైన పునాది అని, తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు, తల్లికి కూడా శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా రక్షణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పీడి నాగమణి, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, మేనేజర్ రజిత,తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన అర్చకులు వెంకటేష్ మూర్తి హఠాన్మరణం



**పెద్దపంజాణి నవభూమిన్యూస్ ఆగస్టు 4** పెద్దపంజాణి మండలం చళమంగళం గ్రామా నికి చెందిన ప్రధాన అర్చకులు వెంకటేష్ మూర్తి (42) ఆది వారం హఠాన్మరణం చెందారు. మండలంలో పలు దేవాలయా లకు ప్రధాన అర్చకులుగా ఉంటూ పలమనేరు పట్టణంలోని శ్రీసత్యనారాయణస్వామి ఆలయ అర్చకులుగా ఉంటున్నారు. పూజాకార్యక్రమాలు, పెళ్లిళ్లు, గృహప్రవేశాలకు హాజరవుతూ జ్యోతిష్యంలో తగిన ప్రావీణ్యం పొందారు. దీంతో క్షణం తీరిక లేకుండా గడిపేవారు. వారం రోజుల క్రితం ఛాతీలో నలతగా ఉండటంతో బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటూ ఆదివారం మృతి చెందారు.

# దళితుడు అనే చిన్న చూపు చూసి ఎంపీపీని తొలిగించి వైసీపీ




**పెద్దపంజాణి నవభూమి న్యూస్ ఆగస్టు 3:** పెద్దపంజాణి మండలానికి చెందిన ఎంపీపీ రెడ్డి కో న వైసిపి పార్టీ తొలగించడం జరిగింది దళితుడు అనే చిన్న చూపు తోనే తనను పార్టీ నుండి సస్పెండ్ చేశారని ఎంపీపీ రెడ్డప్ప తెలిపారు. వైసిపి పార్టీ నుండి ఆయనను సస్పెండ్ చేయడంపై ఆయన మాట్లాడుతూ.... తాను వైసీపీకి వ్యతిరేక కార్యకలాపాలు గాని కార్యక్రమాలలో గాని పాల్గొనడం ఎన్నడూ జరగలేదని తాను అనారోగ్యం కారణంగా వైద్యు ల సలహా మేరకు కొంతకాలం రెస్ట్ తీసుకోవడం జరిగిందని ఇదే అదునుగా భావించి కొందరు తనపై ఉద్దేశపూర్వకంగా కక్ష సాధింపు చర్య చేపట్టే తప్పుడు ఫిర్యాదులతో పార్టీ నుండి బహిష్కరించే వరకు తీసుకొచ్చారని కానీ అధిష్టానం తనకు ఎటువంటి ముందస్తు నోటీసు గానీ ఏది ఇవ్వకుండా పార్టీ నుండి బహిష్కరించడం తను ఊహించలేదని తెలియజేశారు దీని పై నిజ నిజాలు త్వరలో తెలియజేస్తాను అని ఆయన తెలియజేశారు

# ఘనంగా దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ జన్మదిన వేడుకలు



**దెందులూరు ఆగస్టు 4 నవభూమి :** దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కనుల పండుగ గా జరిగాయి. దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ నివాసంలో పలువురు కలిసి మర్యాదపూర్వకంగా ఏసమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దెందులూరు సొసైటీ అధ్యక్షులు శ్రీ గారపాటి కొండయ్య చౌదరి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ పెనుబోయిన మహేష్ యాదవ్ , గ్రామ పార్టీ అధ్యక్షులు కొర్లిపర భాస్కర్ రావు , దెందులూరు తెలుగుదేశం సీనియర్ నాయకులు శ్రీ ఇప్పిలి వెంకటేశ్వరరావు , మాజీ ఎంపీటీసీ జహీర్ , టీడీపీ నాయకులు దూసరి మహేష్ ఎస్సి సొసైటీ ప్రెసిడెంట్ తోట డేవిడ్ తో పాటు పంచాయతీ వార్డు మెంబర్ బూర్లే బాలకృష్ణ బాలు యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కానిస్టేబుల్ ఉద్యోగానికి ముత్తుకూరు అబ్బాయ్ ఎంపిక



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ ఆగస్టు 4:** పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలం ముత్తుకూరు గ్రామానికి చెందిన ఎస్ యాసిన్ భాష కుమారుడు ఎస్ సలీమ్ (24) అనే యువకుడు కానిస్టేబుల్ పరీక్ష రాయగా ఇటీవల కానిస్టేబుల్ ఫలితాలు విడుదల చేయడం జరిగింది. అందులో సలీమ్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు సలీమ్ తన తల్లి తండ్రి ఆశయాలను నెరవేర్చడంతో చాలా సంతోషం గా ఉందని తెలిపాడు పలువురు సైతం సలీమ్ ను అభినందించారు

# ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితం

### జోరుగా కొమ్మమూరు ఆధునీకరణ పనులు

### రూ.21.98 లక్షలతో యుద్ధప్రాతిపదికన పనులు



**పర్చూరు ఆగస్టు 4 (నవ భూమి):** కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని కొమ్మమూరు కాలువ ఆధునీకరణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో దశాబ్దాలుగా మరమ్మతు లకు నోచుకోని కొమ్మమూరు కాలువ పనులు శరవేగంగా సాగుతున్నాయి. కారంచెడు–కుంకలమర్రు గ్రామాల మధ్య, కొమ్మమూరు కాలువ 78.685 కిలోమీటర్ వద్ద సర్ప్లస్ ఎస్కేప్ షట్టర్లు, ఐరన్ ఛానెళ్ల పునరుద్ధరణ కోసం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతర కృషి ఫలితంగా ప్రభుత్వం రూ.21.98 లక్షల నిధులను మంజూరు చేసింది. వెంటనే ఈ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారు. కాలువ కట్టలు బలోపేతం, గుర్రపు డెక్క తొలగించారు. ఈ ఆధునీకరణ వల్ల భారీ వర్షాలు, వరదలు లేదా ఇతర విపత్తుల సమయంలో కాలువ లో అధిక నీటి ప్రవాహాన్ని సులభంగా నియంత్రించవచ్చు. అలాగే ఈ పనుల ద్వారా స్థానిక రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితంగా రైతులకు మేలు జరుగుతుందని, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్ రిబ్బన్ క్లబ్ క్విజ్‌లో

# రాష్ట్రస్థాయికి ఎంపిక

- పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు





**దెందులూరు ఆగస్టు 4 నవభూమి:** రెడ్ రిబ్బన్ క్లబ్ క్విజ్ జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు డిస్ట్రిక్ట్ లెప్రసీ మరియు ఎయిడ్స్ టీబీ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర కృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశానుసారం ఏలూరు జిల్లా డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమం ద్వారా ఏలూరు జిల్లాలో గల జూనియర్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు రెడ్ రిబ్బన్ క్విజ్ జిల్లా వ్యాప్తంగా ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు డిస్ట్రిక్ట్ ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పి శేఖర్ బాబు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజనల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్ టి.యోహన్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ రాజ్ కృష్ణ, డిస్ట్రిక్ట్ లెప్రసీ మరియు ఎయిడ్స్ టీబీ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర కృష్ణ మరియు ఏలూరు తూర్పుగోదావరి జిల్లా క్లస్టర్ మేనేజర్ జి ఆదిలింగం, క్లినికల్ సర్వే విలన్స్ ఆఫీసర్ హరినాథ్ కుమార్ దిశా బృందం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేతలైన వారికి ప్రథమ బహుమతిగా పొందిన విజేతలు ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల చెందిన జి సుమశ్రీ, ఎం సుశాంత్ ఐదు వేల రూపాయలు, ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులు కైకలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన టీ తన్మయి, డి దేవి హర్షిని, రూ 4000, తృతీయ బహుమతి విజేతలుగా చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎస్ కే సహారా, ఎస్ మౌనికలు రూ 3000 గెలుపొందారు. వీరిని నిర్వాహకులు అభినందించారు. త్వరలో నిర్వహించబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వీరికి నగదు బహుమతులు అందజేయనున్నారు.

## రైతులను ఆదుకోవడంలో

# కూటమి ప్రభుత్వం వైఫల్యం

- రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదు
- ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్
- రైతు సమస్యలపై కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మకు వినతిపత్రం అందజేత





**అనంతపురం, ఆగస్టు 04 . నవభూమి బ్యూరో :** కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రైతులు పెద్ద ఎత్తున పంట నష్టపోయే పరిస్థితులు వస్తున్నాయని, అయినా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏ సీజన్‌లో పంట నష్టపోతే అదే సీజన్‌లో ఆదుకున్నారని, కానీ నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదన్నారు. రైతాంగ సమస్యలపై సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణ్ శర్మకు వైసీపీ నాయకులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..“ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అతివృష్టి, అనావృష్టి కారణంగా పెద్ద ఎత్తున జిల్లాలో రైతులు నష్టపోయారు. గత ఏడాది బీమా అందించలేదు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా ఖరీఫ్‌లో వర్షాలు కురవలేదు. జూన్, జూలై మాసాల్లో ఆశించిన వర్షాలు పడలేదు. రైతులు ఆశగా ఎదురుచూసినా ఫలితం లేకుండాపోయింది. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 8.50 లక్షల ఎకరాలు ఉంటే కేవలం 3.26 లక్షల మాత్రమే వివిధ పంటలు సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా 38 శాతం మాత్రమే సాగు చేస్తే అవి కూడా ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. ఇప్పటికే కార్తెలన్నీ అయిపోయాయి. పల్లెల్లో దారుణ పరిస్థితులు ఉన్నాయి. జిల్లాలో ఉద్యాన పంటలు ఎక్కువగా ఉన్నాయి. అలాంటి చోట్ల కూడా బోర్లలో నీరు లేవు. చెట్లు ఎండిపోతున్నా పట్టించుకునే నాథులు లేరు. కేవలం మాటలకే పరిమితం అవుతన్నారు. ఎక్కడ చూసినా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నారు. రైతులకు ధైర్యం చెప్పే పరిస్థితి లేదు ఎక్కడా కనిపించడం లేదు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా ప్రజాప్రతినిధులు సమీక్ష చేసిన పాపాన పోలేదు. ఆలస్యంగా వర్షాలు పడినా..ఒక వేళ వర్షాలు పడకపోయినా ఏం చేయాలన్న ఆలోచన చేయకుండా అందరూ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బోర్ల కింద, హెచ్‌ఎల్‌సీ, హంద్రీనీవా కింద వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేసుకుంటే యూరియా, డీఏపీ లభించడం లేదు. యూరియా కొరత లేదని ఓ వైపు ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. ప్రైవేట్ వ్యాపారులు, అధికారులు కుమ్మక్కు కావడంతో యూరియా దొరడం లేదు. బస్తా యూరియాపై రూ.50 నుంచి రూ.150 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మరోవైపు తుంగభద్ర డ్యాం పొంగిపొర్లుతోంది. శ్రీశైలం డ్యాం నుంచి నీరు సముద్రంలోకి వెళ్లిపోతోంది. నీరు పుష్కలం వస్తున్నాయని చెబుతున్నా ఇప్పటి వరకు హెచ్‌ఎల్ నార్త్, సౌత్ కెనాల్‌కు నీరు వదల్లేదు. ఆ నీరయినా వస్తే ఆయకట్టులో పంటలు సాగు చేయవచ్చు. భూగర్భ జలాలు కూడా పెరుగుతున్నాయి. ఉద్యాన పంటలు కాపాడుకునే అవకాశం ఉంది. అయినా దీని గురించి ఎవరూ ఆలోచించడం లేదు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఏడాది కాలంలో 250 మంది ఆత్మహత్య చేసుకున్నారు. అనంతపురం జిల్లాలో 46 మంది ఆత్మహత్య చేసుకున్నారు. కానీ ఇంత వరకు రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదు. రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. వాటిని పరిష్కరించని పక్షంలో రైతులతో కలిసి పోరాటం చేస్తాం” అని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచి ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా చూడాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వలసలు ప్రారంభం కాకుండా గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పించాలని కోరారు. గత ఏడాదికి సంబంధించి రైతు భరోసా (అన్నదాత సుఖీభవ) డబ్బుల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఏటా ఇస్తానన్న రూ.20 వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన 7 లక్షల మంది రైతులకు వెంటనే పెట్టుబడి సహాయాన్ని వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. చీనీ తోటలకు అనంతపురం జిల్లా ప్రసిది అని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 92 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు జరుగుతోందన్నారు. గతంలో టన్ను చీనీ రూ.40 వేలు పలుకుతుండగా ఇప్పుడు రూ.20 వేలకు మించడం లేదని పేర్కొన్నారు. చీనీ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా హెచ్‌ఎల్‌సీ, హంద్రీనీవా ద్వారా నీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ (ఐఏబీ) సమావేశం నిర్వహించి నీటి కేటాయింపులు చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వలసలు ప్రారంభం కాకుండా స్థానికంగానే గ్రామాల్లో ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఏరాశి నారాయణరెడ్డి, అనుబంధ విభాగాల జిల్లా ఇన్‌చార్జ్ ఉదయ్ కుమార్, రైతు విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొని ఉపేంద్ర రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేంద్రరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కర్ రెడ్డి, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ నీలం భాస్కర్, గ్రీవెన్స్ సెల్ శింగనమల నియోజవర్గ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వైసీపీ నాయకులు చెన్నంపల్లి వెంకటరెడ్డి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, పురుషోత్తం, శ్రీనివాసులు, సుంకిరెడ్డి, నారాయణస్వామి, కసిరెడ్డి కేశవరెడ్డి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ తరపున ఒంటరి మహిళకు రూ.5000 ఆర్థిక సహాయం



**దెందులూరు ఆగస్టు 4 నవభూమి :** దెందులూరు నియోజకవర్గం, పెదపాడు మండలం,ఏపూరు గ్రామం వెళ్ళిన దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు గారిని మార్గ మధ్యంలో ఇటీవలే భర్తను,కొడుకును కోల్పోయిన దుడ్డి మణెమ్మ కలిసి తనకు ఎవరూ లేరని ఒంటరి మహిళగా పెద అవుటపల్లి చర్చి వద్ద భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నానని తన బాధలను చెప్పుకున్నారు, స్పందించిన దెందులూరు నియోజకవర్గ జనసేన ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు,కొఠారు లక్ష్మి లు ఆమెకు ధైర్యం చెప్పి జనసేన పార్టీ అండగా ఉంటుందని తక్షణమే రూ 5000? ఆర్థిక సాయం అందచేసి ఇది ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారే ఈ సాయం పంపిచారని ఇక మీదట ఏ అవసరం వచ్చిన తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారితోపాటు పలువురు జనసేన నాయకులు వీర మహిళలు ఉన్నారు

# జర్నలిస్టులకు పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించండి: ఏపీ యుడబ్ల్యూజేఎఫ్ డిమాండ్




**అనంతపురం ఆగస్టు 04 నవభూమిబ్యూరో :** ఏపీలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలంటూ.. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేస్తోంది. జర్నలిస్టు డిమాండ్స్ డేను పురస్కరించుకుని.. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో ఏపీడబ్ల్యూ జేఎఫ్ నాయకులు రెండు జిల్లాల కలెక్టర్లను కలిసి జర్నలిస్టులు ఎదుర్కొం టున్న సమస్యల్ని, వివరించారు. అనంతపురంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు షఫీ, ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు ఆధ్వర్యంలో ఇన్ ఛార్జి కలెక్టర్ శివనారాయణ శర్మను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేపటి రామాంజినేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల ఆరోగ్యబీమా కొనసాగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు. అలాగే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలన్నారు. జర్నలిస్టుల ఇంటిస్థలాల కేటాయింపుతో పాటు జర్నలిస్టుల ఉద్యోగ భద్రత,, ఇతర సదుపాయాలపై మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. బీహార్ తరహాలో మనరాష్ట్రంలోని జర్నలిస్టులకు 15వేల పెన్షన్ పథకాన్ని అమలు చేయడంతో పాటు సమాచార శాఖను బలోపేతం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తైనా ఇప్పటి వరకు అక్రిడిటేషన్లు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. 6వ తేదిన జరగబోయే క్యాబినెట్ సమావేశంలో ఈ అంశాలన్నింటినీ చర్చించి.. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించా లన్నారు..ఈ కార్యక్రమంలో ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ నాయకులు జయప్రకాష్, డాక్టర్ సూర్య, వేణుగోపాల్, విజయ్ కుమార్, సుధాకర్, బన్సీలాల్, కేశవ, దాదాపీర్ , రాజారెడ్డి, పవన్, శింగనమల ప్రసాద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం





**దెందులూరు ఆగస్టు 4 నవభూమి :** దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం లో జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన శ్రీ సీతారామ లక్ష్మణ గణేష్ సుబ్రహ్మణ్య శ్రీకృష్ణ అయ్యప్ప స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, ఏనుగు వెంకటేశ్వరరావు అంకుల, ఏనుగు ఆచ్చారావు, కేబుల్ శీను, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతా సుబ్బారావు క్లస్టర్ ఇంచార్జీ మారగాని సత్యనారాయణ, గ్రామస్తులు పెద్ద ఎత్తున విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు

# పులకించిన.. మసీదుపురం

**ఎమ్మిగనూరు, ఆగస్ట్ 04(నవభూమి):** ఎమ్మిగనూరు మండలం మసీదుపురం గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి (నరసప్ప స్వామి ) ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా స్వామి వారికి రెండవ సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండే కాక తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో మసీదుపురం గ్రామం పులకించిపోయింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారులు నరసన్న, ఈరన్న, నారాయణ, సుధాకర్, లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, ఆకుపూజ, అలంకరణ, మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులు భక్తి శ్రద్ధలతో నైవేద్యం వండి స్వామి వారికి సమర్పించారు. తలనీలాలు, కానుకలు సమర్పించి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ అధికారులు, ప్రధాన పూజారి ఈరన్న ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించారు.



నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
సోమవారం
5 । ఆగస్టు,2025

# దేవర చెరువు కాలనీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతమనేని




**దెందులూరు, ఆగస్టు 4 నవభూమి :** గత వైసిపి ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో డబ్బులు దండుకుని కనీసం కాలనీకి ప్రజలు నడవడానికి వీలు లేనివిధంగా దారి కూడా ఇవ్వకుండా కాలనీలు ఇచ్చారని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. సోమవారం దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయతీ శివారు వేగవారం పరిధిలో దేవర చెరువు కాలనీకి రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణప్రసాద్ మిల్లుబాబు దెందులూరు ఎమ్మెల్యే చింతమనే ప్రభాకర్ దృష్టికి సమస్య తీసుకువెళ్లడంతో స్పందించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెంటనే క్రిస్టియన్ సంస్థ ఫాదర్ పి బాల సిస్టర్లతో సంప్రదించి వారిని ఒప్పించి కాలనీకి ఉచితంగా రహదారికి ఇచ్చేలా ఒప్పించారు. దీంతోపాటు రూ 30 లక్షల రూపాయలతో వేగవరం దేవర చెరువు కాలనీకి రోడ్డు నిర్మించేందుకు దెందులూరు శాసనసభ్యులు చింతమనే ప్రభాకర్ మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబుతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు చింత సుబ్బారావు, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మారగాని సత్యనారాయణ, చమ్మలమూడి రాము, బజారు గణేష్, బోర్రా చందు, ఏనుగు కేబుల్ శీను, భవాని ప్రసాద్, తహసిల్దార్ బత్తుల సుమతి, ఎంపీడీవో కంతేటి శ్రీదేవి,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అన్నదాత సుఖీభవ పథకం పూర్తిస్థాయి అమలుకు చర్యలు



**దెందులూరు ఆగస్టు 4 నవభూమి :** తహశీల్దార్, దెందులూరు వారి అధ్యక్షతన తహశీల్దార్ వారి కార్యాలయము, దెందులూరు నందు గ్రామ రెవెన్యూ అధికారులకు అగ్రికల్చర్ అసిస్టెంట్లుకు అన్నదాత సుఖీభవ పథకము గురించి సమావేశం ఏర్పాటుచెయడమైనది. సదరు సమావేశములో అన్నదాత సుఖీభవ డబ్బులు పడని లబ్దిదారులకు సంబంధించిన విషయాలలో తీసుకోనవలసిన చర్యలు, వచ్చిన అర్జిలను త్వరితిగతిన పరిష్కరించుటకు తగు సూచనలు ఇచ్చుయున్నారు. సదరు సమావేశములో ఏ.శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దార్, దెందులూరు వారు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్, దెందులూరు వారు, గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ అగ్రికల్చర్ సహాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి సాగు నీరు విడుదల



**మాడుగుల ఆగస్టు 5 నవభూమి:** మండలం లోని జాలంపల్లి గ్రామం లో పెద్దేరు జలాశయం ద్వారా సోమవారం తెల్లవారు జామున 120 క్యూ సెక్కుల నీటిని వ్యవసాయ పనులకు విడుదల చేసినట్లు జలాశయ ఏఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. జలాశయం నీటి మట్టం 137 మీటర్లు కాగా గురువారం తెల్లవారుజామున 136.40 కి చేరడం తో పాటు జలాశయం లో 12 క్యూ సెక్కుల నీరు జలాశయం లో చేరింది.కావున రాచకట్టు ద్వారా 60,ఆర్ఎంసి ద్వారా 60 క్యూ సెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

## అర్జీల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదు:కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం. ఆగస్టు4.( నవభూమి ప్రతినిధి)** అర్జీదారుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని ఈ విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించిన ఉపేక్షించబోనని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులకు స్పష్టం చేశారు ప్రజా సమస్యలు పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం అమలాపురం స్థానిక కలెక్టర్ కార్యాలయం గోదావరి భవనం నందు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ టి నిశాంతి లబ్ధిదారుల నుంచి సుమారు 250 అర్జీలు స్వీకరించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో నిర్దిష్టమైన స్పష్టత ఉండాలని పరిష్కార వేదికలో అర్జీదారు నుండి స్వీకరించిన సమస్యలకు సంబంధించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపే విధిగా చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించిన ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఆశతో ప్రజలు ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదికను ఆశ్రయిస్తారన్నారు ఆ నమ్మకానికి అనుకూలంగా అధికారులు సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని ఈ పరిష్కార వేదికలో నమోదయ్యే అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఈ నేపాథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు సమస్యలను పరిశీలించి నిర్ణీ త కాల పరిమితి లోగా పరిష్కరించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ ఆర్డిఓ.కే మాధవి. జిల్లా నీటి యాజమాన్య సంస్థ పదసంచాలకులు మధుసూదన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి కృష్ణమూర్తి జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ రాజేశ్వరరావు జిల్లా స్థాయి అధికారులు వికాస్ జిల్లా మేనేజర్ జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చట్టమైన చర్యలు తీసుకోవాలి

### బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు

**బాపట్ల - నవభూమి :** మండలంలోని వెస్ట్ బాపట్ల పంచాయతీ పరిధిలో మాత్మజిపురంలో ఎస్టీ యానాది సామాజిక వర్గానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని,చెరువుని కొంతమంది ఆక్రమించుకొని భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చట్టమైన చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు అన్నారు.


సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాపట్ల కలెక్టర్ జె.వెంకట మురళి దృష్టికి తీసుకువెళ్లారు.దీనిపై కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని మండల తాసిల్దారుకి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన్ శక్తి రాష్ట్ర అధ్యక్షులు శీలం రోజన్ బాబు,జిల్లా అధ్యక్షులు మంచాల ఆనంద్ ఉదయ్కిరణ్,బహుజన సమాజ్ పార్టీ పట్టణ 9వ వార్డు ఇంచార్జ్ ఏపూర్ జోసెఫ్,ఒంటిమినేని సంజీవరావు,గంధాల పద్మ తదితరులు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి


**అనంతపురం, ఆగస్టు 04 నవభూమి :**అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు.ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, మల్లికార్జునుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 463 అర్జీలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ఎలాంటి పెండింగ్ లేకుండా గడువుతీరక ముందే సకాలంలో, ఎప్పటికప్పుడు అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. జీరో పావర్టీ పి4కి సంబంధించి మార్గదర్శుల గుర్తింపును వేగవంతం చేయాలని, ఇందులో వెనుకబడిన ఆయా మండలాల అధికారులకు నోటీసులు ఇవ్వాలన్నారు. మార్గదర్శుల గుర్తింపులో పురోగతి తీసుకురావాలని, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, డిటిసి వీర్రాజు, డివిఈఓ వెంకటరమణ నాయక్, మైన్స్ డిడి ఆదినారాయణ, డ్వామా పిడి సలీమ్ భాష, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఆత్మారావు, డిఈఓ ప్రసాద్ బాబు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

◆ అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు ◆ జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్



**అనంతపురం ఆగస్టు 04 నవభూమి బ్యూరో :** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, యూ౦ పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, డిపివో సమత హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..(1) కదిరి మండలం మూర్తి పల్లె కు చెందిన బి. శ్రీనివాసులు నాయక్ మాకు చెందవలసిన భూమి మాకు వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని కోరియున్నారు.(2)బుక్కపట్నం మండలం, గసికావారిపల్లి గ్రామానికి చెందిన ఇల్లూరి మల్లమ్మ తన పొలం లోకి వెళ్లుటకు రాస్తా సమస్యను పరిష్కరించాలని అభ్యర్తించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి-85, పెనుకొండ-79, ధర్మవరం- 72, మరియు కదిరి-33, వినతులు మొత్తం 269 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదు

◆ ఎరువుల కోసం రైతులు క్యూలైన్లో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది ◆ రైతు ద్రోహి చంద్రబాబు నాయుడు

◆ మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ కూటమి ప్రభుత్వంపై ఫైర్





**అనంతపురం ఆగస్టు 04 నవభూమి బ్యూరో :**రాష్ట్రంలో యూరియా సహా ఎరువుల కొరత, గంటల తరబడి క్యూలైన్లు లో నిలబడడం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు, ఎరువుల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతలు తీవ్రంగా కష్టాలు ఎదుర్కొంటున్న సమస్యలను, వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో రైతులు గాని ఏ వర్గాలు గాని క్యూ లైన్ లో నిలబడి పరిస్థితులు లేవు. కానీ ఇప్పుడు చంద్రబాబు పుణ్యాన అన్నదాతలు మళ్లీ ఎర్రటి ఎండలో గంటలు తరబడి క్యూ లైన్ లో నిలబడే దుస్థితి దాపురించింది, రాష్ట్రంలో యూరియా సహా ఎరువుల కొరత రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అధికారికి కి వినతి పత్రం అందజేశారు. శ్రీ సత్య సాయి జిల్లా సోమందపల్లి మండల కేంద్రంలో రైతుల సమస్యలపై మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ సోమందపల్లి మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని సంక్షోభంలో కూరుకు పోయేలా చేస్తున్న చంద్రబాబు అన్నదాతల ఉసురు తీస్తున్నారు, వైసిపి ప్రభుత్వం లో ఐదేళ్ల వైయస్సార్ రైతు భరోసా ఏటా 13500 అందించి అన్నదాతలకు తోడుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు. పరిస్థితులు ఇప్పుడు అలా లేవు, లక్షణంగా కొనసాగుతున్న రైతు భరోసా పథకాన్ని ఆపిన దుర్మార్గుడు చంద్రబాబు. రెండో ఏడాది ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు దాటిపోయింది, ఇప్పుడు రెండేళ్లకు 40000 గాను ఐదు వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు, అది కూడా ఏడు లక్షల మంది అన్నదాతలకు అన్నదాత సుఖీభవ వర్తింపజేయకుండా ఎగ్గొట్టిన పాపాత్ముడు చంద్రబాబు అన్నారు.సబ్సిడీ ఎరువులు అందించాల్సింది పోయి, ప్రైవేట్ దుకాణాలలో కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని రైతులు మండిపడుతున్నారు, ఒక పక్క ప్రభుత్వం ఇవ్వకుండా మరోవైపు కాంప్లెక్స్ ఎరువుల ధరను సైతం పెంచేస్తున్నారు, ఎరువుల కంపెనీలు 100 నుంచి 255 వరకు కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు అనేక హామీ లు ఇచ్చింది, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ రూపంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకు పోగా రైతులను మరిన్ని కష్టాలు గురి చేస్తున్నారన్నారు.ఏ రైతు కు గిట్టుబాటు ధర దొరకడం లేదు, రైతు తాను పండించిన పట్టిన రోడ్డు మీద వేయాల్సిన పరిస్థితి కూటమి ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు.ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. గత ఏడాది ఇన్సూరెన్స్ ను చెల్లించకపోవడంతో రైతులు బీమా డబ్బులు రాని పరిస్థితి ఏర్పడింది,అంతేకాదు రైతులకు సున్నా వడ్డీ పథకాలు కూడా ఎత్తివేశారు. రైతులకు విత్తనం నుంచి పంట అమ్మడం వరకు అండగా ఉన్న ఆర్బికేల వ్యవస్థను పూర్తిగా నీరు గార్చేశారు, గ్రామస్థాయిలో రైతులకు చేదోడుగా ఉన్న వ్యవస్థలను నాశనం చేశారన్నారు,ఎరువులు కోసం మళ్లీ రైతులు క్యూ లైన్ లో నిడబాల్సిన పరిస్థితి నెలకొన్నాయి, రైతులకు అందుబాటులో ఎరువులు ముఖ్యంగా యూరియా దొరకపోవడంతో ఎక్కడకు వెళ్లాలో రైతులు అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు,యూరియా కేటాయింపులకు సరఫరాకు మధ్య చాలా వ్యత్యాసం ఉంది. పొటాష్ కలిసిన కాంప్లెక్స్ ధరలు అమాంతం పెరిగిపోయాయి, బఫర్ స్టాక్ నిర్వహణ లోపం కారణంగా యూరియా ధరలను సైతం వ్యాపారస్తులు పెంచేస్తున్నారు, యూరియా బస్తాలపై బ్లాక్ మార్కెట్లో 60 రూపాయల నుంచి 100 రూపాయలు వరకు అదనంగా డిమాండ్ చేస్తున్న పరిస్థితి నెలకు కొనిందన్నారు.కళ్ళ ముందు కనిపిస్తున్న రైతుల సమస్యలను పరిష్కరించకుండా కక్ష సాధింపు రాజకీయాలు డైవర్షన్ రాజకీయాలే ప్రాధాన్యత ఇస్తున్నారు, రైతులు ఓవైపు కష్టాలు పడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం సమీక్షలు చేసే పరిస్థితి కూడా కనిపించలేదు, ఈ విషయాన్ని ప్రభుత్వం తీసుకున్నట్లు ఎక్కడ కనిపించట్లేదు .రైతులు సమస్య పట్ల ప్రభుత్వం చాలా ఉదాసీనతతో వ్యవహరిస్తోందని కూటమి ప్రభుత్వంపైతీవ్రంగా మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ పలు మండలాల ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, మహిళా నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..


## జర్నలిస్టుల ప్రధాన సమస్యల పరిష్కరించాలి: ఎపిడబ్ల్యుజెఎఫ్ కలెక్టర్‌కు వినతి



**అమలాపురం ఆగస్టు4. (నవభూమి ప్రతినిధి):**ఏపీలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలంటూ..డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ మట్టపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ నాయకులు అమలాపురంలో సోమవారం జిల్లా కలెక్టర్లను కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్ని, వివరించి వినతి పత్రం అందజేసారు.ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కోశాధికారి, జిల్లా కన్వీనర్ మట్టపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని, జర్నలిస్టులకు ఇంటిస్థలాల కేటాయింపుతో పాటు ఉద్యోగ భద్రత,ఇతర సదుపాయాలపై మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు... అమలాపురం నియోజకవర్గ శాఖ అధ్యక్షుడు కడలి రాజు మాట్లాడుతూ బీహార్ తరహాలో మనరాష్ట్రంలో కూడా జర్నలిస్టులకు 15వేల పెన్షన్ పథకాన్ని అమలు చేయడంతో పాటు సమాచార శాఖను బలోపేతం చేయాలన్నారు... అక్రిడిటేషన్లు వెంటనే మంజూరు చెయ్యాలని,క్యాబినెట్ సమావేశంలో ఈ అంశాలన్నింటినీ చర్చించి.. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యవర్గ సభ్యులు సమయమంతుల హరి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు హౌసింగ్ లోన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొత్తపేట ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు బాబులు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించి త్వరగా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పల్లా సూర్య ప్రకాష్ రావు,ఎండి బషీర్, కడలి సూరిబాబు,పెయ్యల వెంకటేశ్వరరావు, పరమట భీమా మహేష్, రెడ్డి బాబు. రాంబాబు. ఆకుల సురేష్.బీసీఎన్ రవి. వెంకటేశ్వరరావు,గోసంగి శ్రీను, మోత వెంకటేశ్వరరావు,జోసెఫ్, విత్తనాల నాగకిషోర్, మట్టపర్తి రాజు, మామిడి శెట్టి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి చౌకబారు రాజకీయాలకు కాలం చెల్లింది

### జగన్ విలువ లేని రాజకీయాలు మానుకోవాలి



**అనంతపురం ఆగస్టు 04 నవభూమి :**విలువలు లేని రాజకీయాలను జగన్ మానుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం ఒక ప్రెస్ నోట్ ను విడుదల చేశారు. తన వైకాపా పార్టీ కనుమరుగు కాకుండా రాజకీయ ఉనికిని చాటుకునేందుకు జగన్ తన మీడియా ఛానల్ విలువలేని రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మండిపడ్డారు. ఒక్క మహిళపై సభ్య సమాజం తలవంచుకునేలా నీచంగా మాట్లాడిన ప్రశాంత్ కుమార్ రెడ్డిని పరామర్శించేందుకు జగన్ హెలికాప్టర్లో వచ్చి అతనిని పక్కన కూర్చోబెట్టుకుని ప్రభుత్వంపై నిందలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. వార్తలలో విశ్వసనీయత ముఖ్యమని వాస్తవాలు ఎక్కడ చూపించకుండా ఓ ప్రముఖ పత్రిక ఛానల్ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జగన్ నెల్లూరు టూర్ ఫ్లాప్ కావడంతో గ్రాఫిక్స్ తో జనాన్ని చూపించుకోవాల్సిన పరిస్థితి వారికి ఉందని అన్నారు. నెల్లూరులో ఎవరిని అడిగిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంచితనం గొప్పతనం గురించి చెబుతారని అలాంటి వ్యక్తి సతీమణి, ఒక ప్రజా ప్రతినిధి, టీటీడీ బోర్డు నెంబర్ ప్రశాంతి రెడ్డి మీద తప్పుడు మాటలతో నోరు పారేసుకోవడం నీచమైన చర్య అని అన్నారు. ఇకనైనా విలువలతో కూడిన రాజకీయం చేస్తూ ప్రజా శ్రేయస్సు కోరుతూ నడుచుకొంటే ప్రజల మన్నలను పొందుతారు. లేదంటే భవిష్యత్తులో రాజకీయాల్లో వైసీపీ కనుమరగవడం ఖాయం అని అన్నారు. 75 ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు ఒక మర మనిషి లాగా రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు అని, బాబు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని, అందుకే వైసిపికి భయం పట్టుకొని ఇలా దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.

## వాహనదారుల ప్రాణాలు తీస్తున్న శునకాలు

**అమలాపురం . ఆగస్టు4. నవభూమి:**అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శునకాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గ్రామాల లో లేగదూడలను పెంపుడు కోళ్లను తినివేయడం మనుషులు మీద గుంపులు గుంపులుగా పడి కరవడం తరుముతూ భయానక వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. వాహనాలపై వెళ్లె వారు ప్రాణాలు కోల్పోతున్నారు. పి గన్నవరం సమీపంలోని వై కొత్తపల్లికి చెందిన జనసేన కార్యకర్త శ్రీనివాసరావు బైక్ మీద వెళుతుండగా శునకం అడ్డురావడంతో ప్రమాదానికి గురై చికిత్సపొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. అదే విధంగా అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి గ్రామానికి చెందిన పెనుమాల దుర్గాప్రసాద్ (21) అనాతవరం ఎడమవైపు వెళుతుండగా వనువులమ్మ గుడివద్ద శునకం అడ్డురాగా ప్రమాదానికి గురై ఆదివారం రాత్రి కిమ్స్ లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ సంఘటన లతొ ప్రజలు భయా భ్రాంతులు చెందుతున్నారు. వెంటనే అధికారయంత్రాంగం చర్యలు తీసుకుని శునకాల బారినుండి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.





నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
సోమవారం
5, ఆగస్టు,2025

# అర్జీదారుల సమస్యల పరిష్కరంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోం



**బాపట్ల – నవభూమి :** అర్జీదారుల సమస్యలు నిర్ణిత గడువులోపు చట్టపరిధిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. వారి సమస్యలు విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి, అర్జీలను చట్టపరిధిలో త్వరితగతిన విచారించి నిర్ణిత గడువులోపు సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ సమస్యలు విన్నవించుకోవచ్చునని తెలిపారు. అందజేసిన రాతపూర్వక అర్జీలను సంబంధిత పోలీస్ అధికారులకు పంపి త్వరితగతిన చట్టపరిదిలో విచారణ జరిపించి, బాదితుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను చట్ట పరిదిలో త్వరితగతిన విచారించి నిర్ణిత గడువులోపు సమస్య పరిష్కారం చూపని యెడల సంబంధిత పోలీస్ అదికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను హెచ్చరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి 67 మంది అర్జీదారులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విశ్వ విద్యాలయాన్ని సందర్శించిన డీఎంహెచ్ఓ డాక్టర్ ఈబి దేవి





**అనంతపురం ఆగస్టు 04 నవభూమి :** గత నాలుగు రోజులు ముందు విద్యాలయంలో కొంత మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకున్న డి యం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి వెంటనే స్పందించి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయించడం జరిగింది .ఆ సమయంలో అస్వస్థతకు గురైన విద్యార్థులు కు వివిధ పరీక్షలు నిర్వహించగా వైరల్ ఫీవర్స్ తో పాటు దగ్గు ,జలుబు వంటి లక్షణాలు ఉన్నాయని వైద్యులు గుర్తించారు. ఆ వెంటనే వైద్యులు చికిత్స అందించారు. అక్కడే హెల్త్ క్యాంపు లు నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం కోసం మరోసారి డీ యం హెచ్ ఓ సందర్శించి అక్కడి అధికారులతో విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని పై వారితో మాట్లాడి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు వల్ల వైరల్ ఇన్ఫెక్షన్స్ వచ్చాయని అందరికి నయము కావడం జరిగిందని తెలిపారు. అయినా హెల్త్ క్యాంపు నిర్వహించినట్టు తెలిపారు.

# ఎమ్మెల్యే నశీర్ అహ్మద్‌పై రాజకీయ కుట్ర

## ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

## మైనార్టీ సెల్ మహమ్మద్ ఖలీరుద్దీన్



**గుంటూరు, ఆగస్టు 04 (నవభూమి)** తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నశీర్ అహ్మద్‌పై కావాలని ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం జరుగుతోందని, ఇది ఒక కుట్ర అనే ఆరోపణలు వచ్చాయి. ఈ కుట్ర వెనక ఆయన వేగంగా ఎదుగుతున్న ప్రజాదరణను ఓర్చలేని కొన్ని శక్తులున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ అన్నారు.నశీర్ అహ్మద్ ప్రజాసేవలో ఎంతో నిబద్ధతతో పని చేస్తుండగా, ఆయనపై నకిలీ వీడియోలతో అపోహలు కలిగించేందుకు కొన్ని వర్గాలు ప్రయత్నిస్తున్నాయని ఖలీలుద్దీన్ ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యగా ఖండించారు.ఇది కేవలం నశీర్ వ్యక్తిగత విజయం కాదు, మైనారిటీ వర్గాల ఆశలపై విజయకేతనం," అని వ్యాఖ్యానించిన ఆయన, ఇటువంటి అవాస్తవాలను నమ్మవద్దని ప్రజలను కోరారు. దీనిపై నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తూర్పు నియోజకవర్గంలో 20 ఏళ్లుగా ఇతర పార్టీల బలాన్ని నశీర్ అహ్మద్ తగ్గించారని, హజ్ కమిటీ డైరెక్టర్‌గా, వక్ఫ్ బోర్డ్ సభ్యునిగా, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్‌గా కొనసాగుతున్న ఆయనపై ఈ దుష్ప్రచారం జరుగుతోందని ఖలీలుద్దీన్ మండిపడ్డారు.

# అశోక్ బాబుని పరామర్శించిన మోదుగుల బసవపున్నారెడ్డి



**బాపట్ల – నవభూమి :** వేమూరు నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ అశోక్ బాబు కాలువలో గుర్రపు డెక్క అడ్డుపడి నాలుగువేల ఎకరాలకు నీళ్లు సరిగా అందని విషయం అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న దాన్ని అడ్డు తొలగించకపోవడంతో నిరాహార దీక్ష చేస్తూ ఆరోగ్యం క్షీణించటంతో ఆస్పత్రిలో చేరిన ఆయనని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బసవపున్నా రెడ్డి సోమవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పక్షపాత పార్టీ అని చెప్పుకునే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సత్వరమే స్పందించి పొలాలకు నీళ్లు అందకుండా అడ్డుగా ఉన్న కాలువలోని గుర్రపు డెక్కను తొలగించే విధంగా అధికారులను ఆదేశించాలన్నారు.మీరు చేయని పక్షంలో ప్రతిపక్ష వైసీపీ పార్టీ ఆ గుర్రపుడెక్కను తొలగించి పొలాలకు నీళ్లు వెళ్ళే విధంగా చేస్తామని అంటే అడ్డుపడడం బాధాకరమన్నారు.ఈ సందర్భంగా రైతుల పక్షంగా నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ బాబుకు సంఘీభావం తెలియజేశారు.

# నాగేశ్వరరెడ్డికి ఎమ్మెల్యే వేగేశన నివాళి

**బాపట్ల – నవభూమి :** పట్టణంలోని 24వ వార్డు డ్రైవర్స్ కాలనీకి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మున్నం నాగేశ్వరరెడ్డి మరణించగా వారి పార్థివ దేహానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు.తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఆయన వెంట బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి,ప్రెసిడెంట్ కుట్టుబోయిన రమేష్,కుక్కల శ్రీనివాసరెడ్డి,రామిరెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయిలో క్యాన్సర్ వ్యాధుల 4.0పై శిక్షణ

**అనంతపురం ఆగస్టు 04 నవభూమి :** అనంతపురం జిల్లాలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఈరోజు తేదీన (04-08-2024) క్యాన్సర్ వ్యాధులపై (- NCD 4.0) జిల్లా స్థాయి అవగాహన శిక్షణా కార్యక్రమం రెండు జిల్లాకు చెందిన సెకండరీ హెల్త్ సేవలలో పనిచేస్తున్న గైనకాలజీ, ఓ బి జి ఇతర నిపుణులైన వైద్యులకు నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఈ.బి. దేవి ప్రారంభించారు. కార్యక్రమంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. షారన్ సోనియా , గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. అత్మారాం , వైస్ ప్రిన్సిపల్ డా. టీ. మధుసూదన్ ఈఎన్టీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డా. రాజేశ్ గ జిల్లా ఎన్ సి డి ,ఆర్ బీ ఎస్ కె ప్రోగ్రాం ఆఫీసర్ డా. జి. నారాయణస్వామి నోడల్ ఆఫీసర్లు సెకండరీ హెల్త్ డాక్టర్ మిథున్ రాకేష్ మరియు డా. గీత – జి ఎం సీ అనంతపురం, డా. యశోద డాక్టర్ నరేష్– బాలాజీ నాయక్ ఎపిడమాలజిస్ట్ పుట్టపర్తి జిల్లా పాల్గొన్నారు.కార్యక్రమంలో, ఓ బి జి, సర్జరీ, రేడియాలజీ, పాథాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాల నుండి నిపుణులు డాక్టర్ మనోరంజన్ రెడ్డి , డాక్టర్ చైతన్య తమ తమ ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్లను సమర్పించారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగానికి చెందిన పీజీ విద్యార్థి డా. కె. రాజేంద్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే నూరా హెల్త్ ప్రతినిధి మిస్టర్ శివ గ పాల్గొన్నారు. ఎన్ పీ సీ డీ సి ఎస్ కార్యక్రమ సిబ్బంది ప్రేమ్ బాబు, కిషోర్, శ్రీరాములు, మౌనిక, శశికలలు కూడా ఈ శిక్షణ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా అసంక్రమిత వ్యాధుల గుర్తింపు ముఖ్యంగా క్యాన్సర్ వ్యాధుల , నిర్వహణ, ఇంటింటి సమగ్ర సర్వే విధానాలపై వైద్యులకు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి






నందు నోటి క్యాన్సర్ రొమ్ము గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ ల పై హాన్స్ ఆన్ ట్రైనింగ్ ద్వారా అవగాహన కల్పించడంతో పాటు, వారికి మౌలిక వైద్య సేవల నైపుణ్యాలను మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశంగా నిర్వహించబడింది.

# నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు

- నాసిరకం మద్యంతో భారీ స్కామ్‌కు పాల్పడ్డారు
- వేల కోట్లతో పేదలకు పెన్షన్లు, సంక్షేమ పథకాలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**గిద్దలూరు, ఆగస్టు 4 (నవభూమి):** ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం హయాంలో నాసిరకం మద్యం వల్ల ఎన్నో అమూల్యమైన ప్రాణాలు కోల్పోయాయని, ఈ విషయంలో పెద్దఎత్తున స్కామ్ జరిగింది అని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టి, స్వార్థ రాజకీయాలకు పాల్పడ్డారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గిద్దలూరు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సీసీ రోడ్లు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఇతర పథకాల పనులకు శంకుస్థాపనలు చేశారు. మొత్తం రూ.12 కోట్లకుపైగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ – "15 నెలల వ్యవధిలోనే రాష్ట్ర వ్యాప్తంగా వందల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టాం. పేదల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం. ఇప్పటికే రూ.33,000 కోట్లను పెన్షన్ల పంపిణీకి కేటాయించాం. తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.10,000 కోట్లను మహిళల ఖాతాల్లో జమ చేశాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ఆగస్టు 1న లక్షకు పైగా స్పౌస్ పెన్షన్లు అందించాం" అని తెలిపారు.ఇసుక అక్రమ రవాణా, గుండ్లకమ్మ గేట్ల ధ్వంసం వంటి చర్యలకు తావిచ్చిన గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన మంత్రి





%-% "ప్రజల సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం. గుండ్లకమ్మ, వెలిగొండ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పించబోతున్నాం. నేతన్నలకు ఉచిత విద్యుత్ కోసం రూ.125 కోట్లు కేటాయించాం" అని వివరించారు.కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేసే వైసీపీ నేతలపై మండిపడుతూ %-% "కళ్లున్నా చూడలేని బుద్ధిహీనులు వారు. మేము చెప్పిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తాం. మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా రూపొందిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అశోక్ రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, ఉగ్రనరసింహా రెడ్డి, టీడీపీ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో ఈనెల 4 నుంచి 13వ తేదీ వరకు

# నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యటన

- కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి
- ఆయా శాఖల అధికారులు అవసరమైన సహకారం అందించాలి
- ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ







**అనంతపురం, ఆగస్టు 04 నవభూమి :** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను పర్యవేక్షించేందుకు వచ్చిన కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి ఆయా శాఖల అధికారులు అవసరమైన సహకారం అందించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు.

సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఉన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ కోసం వచ్చిన కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం అధికారులు, డ్వామా, సంబంధిత శాఖల అధికారులతో ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యటన చేయనుందని తెలిపారు. నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి క్షేత్రస్థాయిలో అవసరమైన వివరాలను ఆయా శాఖల అధికారులు అందజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిలో జరిగిన కార్యక్రమాలకు సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడి విజయగాథల వివరాలను వారికి తెలపాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, మండల, గ్రామ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాతీయస్థాయి మానిటర్ టీంకి సహకారం అందించాలన్నారు.జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీన్), జాతీయ సామాజిక సహాయక కార్యక్రమం దయాల్ అంతోదయ యోజన – ప్రధానమంత్రి గ్రామ సరోవరం పథకం పార్లమెంట్ ఆదర్శ్ గ్రామ యోజన ప్రధానమంత్రి వ్యవసాయ సంజయ్ పథకం వాటర్ షెడ్ అభివృద్ధి డిజిటల్ ఇండియా భూ రికార్డుల ఆధునీకరణ కార్యక్రమం దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలు, గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల సర్వే మరియు మ్యాపింగ్ పథకాలను నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యవేక్షణ చేయనుందని తెలిపారు. ఈనెల 13వ తేదీన జిల్లాలో పర్యటన ముగించుకుని క్షేత్రస్థాయిలో వారు గమనించిన విషయాలు, అంశాల గురించి ఇంచార్జి జిల్లా కలెక్టర్ కి తెలియజేస్తారు.ఈ సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం రీసెర్చ్ ఆఫీసర్ డా.జి.సాంబశివరావు, అసిస్టెంట్ రీసెర్చ్ ఆఫీసర్ సబ్బతి నవ్య, డ్వామా పిడి సలీం బాషా, జెడ్పి సీఈవో శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ పీడి శైలజ, డిఆర్డిఏ ఎపిడిలు గంగాధర్, సత్యనారాయణ, సర్వే ఏడి రూప్ల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర పర్యవేక్షణ


**విశాఖపట్నం, నవభూమి:–** జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రులు, ఫెర్టిలిటీ సెంటర్లు, సరోగసీ కేంద్రాలపై ఆరోగ్యశాఖ దృష్టి సారించింది. వీటిని నిరంతరం పర్యవేక్షించేలా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు ప్రోగ్రామ్ ఆఫీసర్లకు బాధ్యతలను అప్పగించారు.తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి వ్యవహా రం వెలుగులోకి వచ్చిన తరువాత జిల్లా కలెక్టర్ ప్రత్యేకం గా ఆరోగ్యశాఖతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఫెర్టిలిటీ సెంటర్లు, సరోగసీ కేంద్రాలపై దృష్టిసారించాలని, నిబంధనలు పాటించని వాటిపై కఠినంగా వ్యవహరించా లని ఆదేశించారు. అదే సమయంలో నిరంతరం తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఈ మేరకు ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీల కోసం అధికారులను నియమించారు. వీరిలో డెమో, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, జిల్లా ఉమెన్ హెల్త్ ఆఫీసర్ ఉన్నారు. వీరంతా తొలుత జిల్లాలో ఉన్న 53 ఫెర్టిలిటీ సెంటర్లు, సరగోసీ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించేలా ఆదేశాలు జారీచేశారు. ప్రతిరోజూ ఐదు కేంద్రాలను తనిఖీ చేయాలని సూచించారు. ఇప్పటి వరకు ఆయా కేంద్రాల్లో జరిగిన ప్రతి కేసుకు సంబంధించిన ఫైళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. సృష్టి వ్యవహారం వెలుగులోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు ఆధ్వర్యంలో 11 ఫెర్టిలిటీ సెంటర్లు, సరోగసీ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. మిగిలిన వాటిని అధికారులు తనిఖీ చేయనున్నారు.రెండో దశలో ఆస్పత్రుల తనిఖీమొదటి దశలో సరోగసీ, ఫెర్టిలిటీ సెంటర్లలో తనిఖీలు నిర్వహించేలా నిర్దేశించారు. రెండో దశలో ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్‌లు, క్లినిక్‌లు, డెంటల్ హాస్పిటల్స్‌లో తనిఖీ.

# స్పా డైమండ్స్ బ్రాంచ్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన




**బాపట్ల – నవభూమి :** పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద రామకృష్ణ జ్యూలరీ మార్ట్ వారి స్పా డైమండ్స్ బ్రాంచ్‌ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జనార్ధన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల – నవభూమి :** రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డిని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ వెలగపూడి సచివాలయంలో సోమవారం మర్యాదపూర్వంగా కలిశారు.బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెం నుండి పెదపులుగువారిపాలెం రోడ్ల పరిస్థితిని వివరించి నూతన రోడ్ల నిర్మాణం కొరకు తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదనలను మంత్రి బిసి జనార్ధన్ రెడ్డికి అందజేశారు.

# రైతుల సమస్యలను పరిష్కరించాలని వైసిపి నాయకులుడిమాండ్



**అమలాపురం. ఆగస్టు4. నవభూమి:** అంబేద్కర్ కోనసీమ జిల్లా వేసిపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం . ఆవరణలో వైస్సార్సీపీ నేతలు రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నిరసనతెలిపారు.అనంతరం వైయస్సార్సీపి పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు..ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా ఎరువులు అందించాలని , అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులందరికీ వర్తింప చేయాలనీ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పినపే విశ్వరూప్,జక్కంపూడి విజయలక్ష్మి, ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణ రావు,బొమ్మి ఇజ్రాయిల్, జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, అమలాపురం నియోజకవర్గం పార్టీ కో ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి,పిల్లి సూర్యప్రకాష్. తో రం గౌతం,పితాని బాలకృష్ణ . చెల్లి . బోయిన నాని కేత భాను తేజ శీలంసూరిబాబు జిన్నూరి వెంకటేశ్వరరావు బాబి గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

**బాపట్ల – నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వ్యాపార సముదాయాలపై మునిసిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి ఆదేశాలను అనుసరించి సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై దాడులను పారిశుధ్య విభాగ అధికారులు నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ ప్రాంతంలో దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఫాన్సీ దుకాణాలు, బిర్యానీ హొటల్స్, టిఫిన్ హొటల్స్, ఇతర వ్యాపార సముదాయాలపై దాడులను ముమ్మరం చేశారు. సుమారు 50 కిలోల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద నుండి 6వేల రూపాయల అపరాధ రుసుమును విధించారు. ప్రతిరోజు దాడులు చేస్తున్నప్పటికీ ప్రసార సాధనాల ద్వారా ప్లాస్టిక్ నిషేధం ఉందని అవగాహన కల్పిస్తున్నప్పటికీ విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు. వ్యాపారస్తులు ఇంకను విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు.అమ్మకాలు చేస్తున్న దుకాణాలను గుర్తించి సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వ్యాపారస్తులను హెచ్చరించారు. ఈ తనిఖీలలో శానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ నజీర్, పురపాలక సంఘ సిబ్బంది ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
8 | విజయవాడ
సోమవారం
5 । ఆగస్టు,2025


## ఇంటర్‌లో పెరిగిన ప్రవేశాలు



**విశాఖపట్నం,నవభూమి:-** జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ ఏడాది ప్రవేశాల సంఖ్య పెరిగింది. జడ్పీ, జీవీఎంసీ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న హైస్కూల్ ప్లస్‌లో కొన్నిచోట్ల ప్రవేశాల్లో మెరుగుదల పెరుగుదల మరికొన్నిచోట్ల ఎలాంటి వృద్ధి నమోదుకాలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యాభివృద్ధిపై దృష్టి సారించడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల సంఖ్య పెరిగిందని భావిస్తున్నారు.జిల్లాలో పది ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. ఈ విద్యాసంవత్సరంలో ఇంతవరకు ప్రథమ ఏడాదిలో 2,882 మంది విద్యార్థులు చేరారు. మరింతమంది చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కాగా గత ఏడాది 2,816 మంది మాత్రమే ప్రవేశాలు పొందారు. పాతజైలు రోడ్డులోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో ఇప్పటివరకు 831 మంది విద్యార్థినులు చేరారు. దీంతో ప్రథమ, ద్వితీయ ఏడాది మొత్తం 1,470 మంది విద్యార్థినులున్నారు. కృష్ణా డిగ్రీ కళాశాలలో జనరల్, ఒకేషనల్ కలిపి 850 మంది ప్రవేశాలు పొందగా, మధురవాడ జూనియర్ కళాశాల ప్రథమ ఏడాదిలో 83 మంది చేరారు. ఇప్పటివరకు గెస్టు ఫ్యాకల్టీతోనే బోధించే ఈ కళాశాలలకు ఇటీవల కొన్ని సబ్జెక్టులకు రెగ్యులర్ అధ్యాపకులు వచ్చారు. ఆనందపురం, మల్కాపురం కళాశాలల్లో 25 నుంచి 30 మంది చేరారు. గతంలో ఈ రెండుచోట్లా ప్రవేశాల సంఖ్య స్వల్పంగానే ఉండేది.ప్రభుత్వ చర్యలతోనే...కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. తల్లికి వందనం పథకం వర్తింపచేయడం ప్రవేశాల సంఖ్య పెరగడానికి కారణమని అధ్యాపకులు చెబుతున్నారు. ఈ ఏడాది పోటీ పరీక్షలు రాసేందుకు వీలుగా విద్యార్థులకు రూ.10 వేల విలువచేసే ఐఐటీ, నీట్ మెటీరియల్ పుస్తకాలు ఉచితంగా అందజేశారు. ఒకేషనల్ కోర్సుల్లోని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ పుస్తకాలు అందించారు.

## ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి



**బాపట్ల - నవభూమి :** ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని. జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు నేరుగా ఆయన స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా బాధ్యతతో పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 205 వినతులు అందగా, వారు పలు సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గం చేశారు.మిగిలిన వాటిని సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల దరఖాస్తులపై స్పందించి, దరఖాస్తుదారులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరించి వారికి ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. పిజిఆర్ఎస్ కు వచ్చే దరఖాస్తులను ఆడిటింగ్ చేయుటకు ఆడిట్ టీం వివరాలను అందజేయాలని, వారికి ఆడిటింగ్ చేయుటలో శిక్షణ తరగతులు నిర్వహించి పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని ఆయన అన్నారు. పి4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్,దత్తత చేయుటలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మండల ప్రత్యేక అధికారులకు, మండల స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. కొన్ని మండలాల్లో బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్, దత్తత చేయకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు. బంగారు కుటుంబాలు మార్గదర్శకులుగా నమోదైన వారిలో యొక్క వివరాలను గ్రామసభల ద్వారా పరిశీలించి అనర్హులను నిర్ధారించి ఆ వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని, అనర్హులను తొలగించాలని ఆయన అధికారులకు సూచించారు. నీడ్ బేస్డ్ సర్వే లో వేమూరు 45%, పర్చూరు 45%, బాపట్ల నియోజకవర్గ 40%, అద్దంకి నియోజకవర్గం 35%, చీరాల నియోజకవర్గం 29%, రేపల్లె నియోజకవర్గం లో 30% మాత్రమే చేసినట్లు గణాంకాలు తెలుపుతున్నాయని ఆయన అన్నారు. రేపటితో నీడ్ బేస్డ్ సర్వే కు చివరి రోజని ఆయన తెలిపారు. వెంటనే నీడ్ బేస్డ్ సర్వే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచనలు జారీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని పూర్తి చేయాలని, మిగిలిపోయిన పించను మొత్తాలను బ్యాంకులో జమ చేయాలని ఆయన అధికారులకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ గర్ తిరంగా అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని మొదటి విడతగా ఆగస్టు 2 నుంచి 8వ తేదీ వరకు, రెండో విడతగా 9 నుంచి 12వ తేదీ వరకు, మూడో విడతగా 13 నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ శాఖల ద్వారా నిర్వహించే వినూత్న కార్యక్రమాలలో జాతీయ జెండా ప్రస్ఫుటంగా కనిపించే విధంగా ఫోటోలు తీసి **www.har ghar tiranga.com** వెబ్సైట్ నందు నమోదు చేయాలని ఆయన తెలిపారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు 'మై తరంగ' అనే అంశంపై పోటీలు నిర్వహించాలని, ఆ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఆగస్టు 15వ తేదీన ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన అధికారులకు తెలిపారు. ఆక్వా ప్రాసెసింగ్ సెంటర్లు, గ్రానైట్ మైనింగ్, గ్రానైట్ కటింగ్, పాలిషింగ్, ఎం ఎస్ ఎం .ఈ మొదలగు పారిశ్రామిక కేంద్రాలలో, వాణిజ్య కేంద్రాల్లో పనిచేస్తూ చట్ట పరిధిలోకి వచ్చే ప్రతి కార్మికునికి రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి జిల్లా కార్మిక శాఖ అధికారికి పలు సూచన చేశారు. జిల్లాలో నిర్వహణలో ఉన్నటువంటి వాణిజ్య, పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు దినసరిభత్యం సరిగా అందుతుందా లేదా, యజమానుల ప్రవర్తనను పరివేక్షించాలన్నారు. ప్రతి కార్మికుడిని ఈ శ్రమం లో నమోదు చేయాలని, ప్రమాదవశాత్తు చనిపోతే వారికి వచ్చే ప్రయోజనాలను అందించడానికి ఆధార్ తో పాటు వారి వివరాలను నమోదు చేయాలని కార్మిక శాఖ అధికారికి ఆయన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఏ షాపులో కూడా యూరియా కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి వ్యవసాయ శాఖ అధికారికి సూచనలు చేశారు. యూరియాను ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు అమ్మిన సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పిల్లలను దత్తత తీసుకోదలచిన తల్లిదండ్రులు చట్టపరంగా మాత్రమే దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. చట్టపరంగా కాకుండా ఇతర మార్గాల ద్వారా పిల్లలను దత్తత తీసుకున్న ఎడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిల్లలను దత్తత కోరు తల్లిదండ్రులు **www.cara.wcd.gov.in** పోర్టల్ ను గానీ లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాపట్ల వారిని సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన తెలిపారు.పిజిఆర్ఎస్ హాలులో జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి"కలిసొచ్చే- కాలానికి నడిసొచ్చే పిల్లలు" పోస్టర్ కేర్ దత్తత వాల్ పోస్టర్ను, జిల్లా విద్య శాఖ అధికారి వారి " పాఠశాల విద్య" వాల్ పోస్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి "ప్రపంచ తల్లిపాల వారోత్సవం" వాల్ పోస్టర్, "కంటి ఆరోగ్యం - సంరక్షణ" వాల్ పోస్టర్ ను, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నకు సంబంధించి వాల్ పోస్టర్, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.జిల్లా అధికారులు సెలవు పైన గాని, కోర్టు పనులపై గాని, శిక్షణా తరగతుల పైన గాని ఇతర ఏ సందర్భంలోనైనా ప్రధాన కార్య స్థానం వదిలి వెళ్ళేటప్పుడు జిల్లా కలెక్టర్ వారి అనుమతి పొంది వెళ్లాలని, అట్లు అనుమతి పొందని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ పరిశీలించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



**బాపట్ల – నవభూమి :** పురపాలక సంఘ పరిధిలోని సూర్యలంక రోడ్డులో గల అన్న క్యాంటీన్ను కమిషనర్ జి.రఘునాథరెడ్డి ఆదేశాలను అనుసరించి సోమవారం మధ్యాహ్నం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. ఎస్.కృష్ణా రెడ్డి పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి వచ్చిన వారిని అడిగి ఆహార నాణ్యత కల్పించిన సదుపాయాలను గురించి అడిగి వివరాలను తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. క్యాంటీన్ సిబ్బంది తో మాట్లాడుతూ క్యాంటీన్ పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని , స్వచ్ఛమైన త్రాగునీరు వచ్చే వారికి అందుబాటులో ఉంచాలని సూచించారు.


## ముగ్గురు దోపిడీ దొంగల అరెస్టు



**పాడేరురూరల్, నవభూమి:-** బ్యాంక్ నుంచి పింఛన్ నగదు విత్‌డ్రా చేసి వెళుతున్న పెదబయలు మండలం బొండాపల్లి గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌ను కత్తులతో బెదిరించి రూ.15.62 లక్షల నగదు దోచుకున్న ముగ్గురు దోపిడీ దొంగలను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వారిని అరెస్టు చేసి నగదు రికవరీ చేశారు. ఆదివారం తన కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అమిత్‌బర్ధార్ ఈ వివరాలను వెల్లడించారు. పెదబయలు మండలం బొండాపల్లి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కటారి మత్స్యరాజు గత నెల 31న పింఛన్ల పంపిణీ కోసం పెదబయలు ఎస్‌బీఐ నుంచి రూ.15.62 లక్షలు విత్‌డ్రా చేశారు. ఆ నగదుతో బొండాపల్లి వెళుతుండగా ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట సమీపంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు ఆయన వాహనాన్ని అడ్డగించి కత్తులతో బెదిరించి నగదును అపహరించుకుపోయారు. దీనిపై బాధితుడు పెదబయలు ఎంపీడీవోతో కలిసి ముంచంగిపుట్టు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ జె.రామకృష్ణ కేసు నమోదు చేశారు. ఎస్పీ అమిత్‌బర్ధార్ ఆదేశాల మేరకు డీఎస్పీ షేక్ షెహబాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నెల 2వ తేదీన ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు గ్రామ శివారులో ముగ్గురు వ్యక్తులు అధిక మొత్తంలో నగదును పంచుకుంటున్న సమయంలో జి.మాడుగుల సీఐ బి.శ్రీనివాసరావు, ముంచంగిపుట్టు ఎస్ఐ జె.రామకృష్ణ, పోలీసు సిబ్బంది వారిని చాకచక్యంగా పట్టుకున్నారు. వారి నుంచి రూ.15.62 లక్షల నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, రెండు కత్తులను స్వాధీనం చేసుకున్నారు. దోపిడీకి పాల్పడిన వారు ఒడిశా రాష్ట్రం కోరాపుట్టు జిల్లా నందపూర్ బ్లాక్ గోలూరు గ్రామానికి చెందిన సంతోశ్‌కుమార్ మహాపాత్రో, జయపూర్ బ్లాక్ బాపూజీనగర్‌కు చెందిన వికాస్ కొర్ర, జయపూర్ బ్లాక్ బలియా పంచాయతీ నేలకూడ గ్రామానికి చెందిన స్వప్నిల్ దురైగా గుర్తించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దొంగలను పట్టుకోగలిగారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. స్వల్ప వ్యవధిలో కేసును ఛేదించి పూర్తి స్థాయిలో నగదును స్వాధీనం చేసుకున్న జి.మాడుగుల సీఐ బి.శ్రీనివాసరావు, ముంచంగిపుట్టు ఎస్ఐ జె.రామకృష్ణ, అరకు, పెదబయలు ఎస్ఐలు జి.గోపాలరావు, కె.రమణ, ముంచంగిపుట్టుకు చెందిన పోలీస్ కానిస్టేబుళ్లు ఎస్.రవికుమార్, ఎం.శ్రావణ్‌కుమార్, సీహెచ్ భరత్, హెచ్‌సీ కె.సంజీవ్, పెదబయలు పీసీ ఆర్.రమేశ్, హెచ్‌సీ సీహెచ్ రమణమూర్తి, అరకు పీసీలు కె.నారాయణరావు, పి.రామ్మూర్తిలను ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు.

## రాష్ట్రంలో ఎరువుల కొరత నివారించాలి

◆ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున



**బాపట్ల - నవభూమి :** రాష్ట్రంలో యూరియా ఎరువులు కొరత రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున జిల్లా కలెక్టర్‌ని కోరారు.జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రైతులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నియోజకవర్గ పార్టీ ఇన్చార్జిలు మాజీ శాసనసభ ఉపసభాపతి కోనా రఘుపతి,పర్చూరు నియోజకవర్గ ఇన్చార్జి గాదె మధుసూదన్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ మురళికి అర్జీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పంటలు వెయసుకునే సమయానికి రైతులకి ఎరువుల కొరత ఏర్పడిరదని సత్వరమే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.టిడిపి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రైతులకు అనేక హామీలు ఇచ్చి మరచిందన్నారు.సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదని సూపర్ సెవెన్ రూపంలో ఇచ్చిన హామీలను నిల పెట్టుకోక పోగా రైతులను మరిన్ని కష్టాలకు గురి చేస్తున్నారన్నారు.రైతులకు పెట్టుబడి సహాయం కింద సంవత్సరానికి రూ.20వేలు ఇస్తామని జూన్ 2024 సంవత్సరం నుంచే ఈ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు.రెండు సంవత్సరాలకు గాను ప్రతి రైతుకు రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.5000లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు.రైతులను ఈ రకంగా మోసం చేస్తూ వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతులు అధిక వడ్డీలకి అప్పులు తీసుకుని వాటి మీద ఆధారపడే పరిస్థితిని సృష్టించారన్నారు.రైతులకు గిట్టుబాటు ధర దొరకక రైతులు పండిరచిన పంటలను రోడ్డు మీద పడేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.ప్రభుత్వం రైతులను ఆదుకునే ధరల స్థిరీకరణ నిధిని ఎత్తివేసి రైతులను కష్టాలు పాలు చేశారన్నారు.ఉచిత పంటల భీమాను రద్దుచేసి గత ఏడాది ఇన్సూరెన్స్‌లు చెల్లించకపోవడంతో రైతులకు బీమా డబ్బులు రాని పరిస్థితి ఏర్పడిరదన్నారు.రైతులకు విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అండగా ఉన్న ఆర్బికేల వ్యవస్థను పూర్తిగా నీరుగార్చి గ్రామస్థాయిలో రైతులకు చేదోడుగా ఉన్న వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. మరి ముఖ్యంగా రైతులకు ఎరువులను పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఎరువుల కొరతతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని ఆరోపణ చేశారు.ప్రైవేటు వ్యాపారులందరూ సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోపిడీ చేస్తున్నారన్నారు.రైతులు ఒకవైపు కష్టాలు పడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం సమీక్షలు చేసే పరిస్థితి కూడా కనిపించడం లేదని ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా తీసుకున్నట్లుగా ఎక్కడ కనిపించడం లేదని రైతుల సమస్యల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులకు వెంటనే సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచాలని యూరియా కొరతను వెంటనే నివారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించాలని బ్లాక్ మార్కెట్కు తరలించే లైసెన్సులు రద్దు చేయాలని వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు.వీటన్నింటితో పాటు ఉచిత పంటల భీమాను అమలు చేసి గత ఏడాది రైతు భరోసా డబ్బుల బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని తదుపరి అన్నదాత సుఖీభవ డబ్బులను కూడా ఎప్పుడు ఇస్తారో ప్రకటించాలన్నారు.కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వంలో హామీల్కెన ప్రత్యేక ఇస్తానన్న రూ. 20 వేలు ఇవ్వాలన్నారు.తొలగించబడిన రైతులు ఏడు లక్షల మంది లబ్ధిదారులకు వెంటనే పెట్టుబడి సహాయాన్ని వారి ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు మోదుగల బసవ పున్నారెడ్డి,చేజర్ల నారాయణరెడ్డి,జోగి రాజా,నాయుడు జలారామిరెడ్డి,బుల్లిరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి నేతల ఎన్నికల హామీలు ఏమయ్యాయి

### మేయర్ మహమ్మద్ వసీం





**అనంతపురం ఆగస్టు 04 నవభూమి :**ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నగర మేయర్ మహమ్మద్ వసీం ప్రశ్నించారు.నగర పరిధిలోని 19వ డివిజన్ లో మేయర్ మహమ్మద్ వసీం బాబు షూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించి క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ ఎన్నికలపుడు సూపర్ సిక్స్, సూపర్ సెవన్ అంటూ మ్యానిఫెస్టో విడుదల చేసి అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది పూర్తిగా ఎగరగొట్టి రెండో యేడాది అరకొరగా అమలు చేస్తూ ప్రజలను మోసం చేశారని విమర్శించారు.బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తాము ప్రజల వద్దకు వెళ్తుంటే వైసీపీ హయాంలోనే తమకు సంక్షేమ పథకాలు బాగా అందేవని,రెట్టింపు పథకాలు ఇస్తామని కూటమి నేతలు చెపితే ఓటువేసి మోసపోయామని ప్రజలు చెపుతున్నారన్నారు .నగరంలో సైతం గతంలో ఎన్నడూ లేని రీతిలో 19వ డివిజన్ పరిధిలో వైసీపీ హయాంలో రూ.1.20కోట్ల వ్యయం చేసి రోడ్డు, డ్రైనేజీలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు..కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్,వైసీపీ సీనియర్ నేతలు అనంత చంద్రారెడ్డి, ఏకేఎస్ ఫయాజ్,అనుదీప్ రెడ్డి నాయకులు షేక్ జావిద్,రామచంద్ర, షాను,కుమార్,మనోజ్,శివ,సాయి,శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెకానికల్‌లో అడ్వైజర్ గోల

**విశాఖపట్నం, నవభూమి:-** జీవీఎంసీ మెకానికల్ విభాగంలో అడ్వైజర్ నియామకం గందరగోళం రేపుతోంది. జీవీఎంసీ వాహనాల పర్యవేక్షణకు గత ఏడాది మార్చిలో అప్పటి కమిషనర్ సాయికాంత్‌వర్మ ఆర్టీసీ మెకానికల్ విభాగంలో విశ్రాంత ఉద్యోగిని ఏడాది కాలానికి అడ్వైజర్‌గా నియమించారు. ఈ ఏడాది మార్చితో అతని గడువు ముగిసింది. తాజాగా గతనెల ఒకటి నుంచి ఈ విభాగంలో మళ్లీ హడావుడి ప్రారంభించారు. కమిషనర్‌తో జరిగే సమీక్షలకు కూడా హాజరవుతున్నారు. నియామక ఉత్తర్వులు లేకపోయినా గౌంతెమ్మ కోర్కెలను తీర్చాలని ఒత్తిడి చేస్తున్నారంటూ ఆ విభాగం అధికారులు, సిబ్బంది గగ్గోలు పెడుతున్నారు.ప్రజారోగ్యం, యూజీడీ, హార్టీకల్చర్, టౌన్‌ప్లానింగ్ విభాగాలతోపాటు అధికారులు విధి నిర్వహణలో తిరిగేందుకు అవసరమైన కార్లు జీవీఎంసీకి ఉన్నాయి. వీటి నిర్వహణ, మరమ్మతులను మెకానికల్ విభాగం చూస్తుంటుంది. ఈ విభాగంలో కొందరు అధికారులు, సిబ్బంది కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. వీటికి అడ్డుకట్టవేయడంతోపాటు వాహన మరమ్మతులను గుర్తించి, ప్రతిపాదనల మేరకు, కాంట్రాక్టర్లతో పూర్తిచేయించే బాధ్యతలను ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగికి అప్పగించారు. అతనికి గౌరవభత్యం కింద నెలకు సుమారు రూ.లక్షతోపాటు కారు సదుపాయం కల్పిస్తూ, ఏడాదికాలానికి నియమించారు. ఈ ఏడాది మార్చితో అడ్వైజర్ గడువు ముగిసింది. తర్వాత పూర్తిస్థాయి కమిషనర్ లేకపోవడంతో సర్వీసు పొడిగించలేదు. అప్పటినుంచి మెకానికల్ విభాగం ఇంజనీర్లే వాహన మరమ్మతులను చూసుకుంటున్నారు. కానీ గతనెల ఒకటి నుంచి అదే ఉద్యోగి హడావుడి చేస్తున్నారు. తనను కమిషనర్ నియమించారని చెబుతూ, మెకానికల్ విభాగంపై కమిషనర్ నిర్వహించే సమీక్షలకు కూడా హాజరైపోతున్నారు. నెలరోజులు గడిచినా నియామక ఉత్తర్వులు జారీకాకపోవడంతో అధికారుల్లో అనుమానం మొదలైంది.గౌంతెమ్మ కోర్కెల చిట్టా అడ్వైజర్‌గా చెప్పుకుంటున్న వ్యక్తి గౌంతెమ్మ కోరికలు కోరుతున్నారని అధికారులు వాపోతున్నారు. కాలపరిమితి ముగిసినా జీవీఎంసీకి కారు అప్పగించలేదు. పైగా అది ప్రైవేటు కాంట్రాక్టర్ కారు కావడంతో నాలుగునెలల బిల్లు చెల్లించాలని ఒత్తిడిచేస్తున్నారు. పోస్టు శాంక్షన్ కాకుండా బిల్లు పెట్టలేమని అధికారులు చెబుతున్నా, జీవీఎంసీలో ఉన్నతాధికారి అండదండలున్నాయని, అతని ద్వారా కమిషనర్‌కు చెప్పిస్తానంటున్నారు. దీంతో మెకానికల్ విభాగం అధికారులు, సిబ్బంది ఎదురుచెప్పేందుకు సాహసించలేకపోతున్నారు. అంతేకాకుండా ఈ విభాగంలోని వాహనాల మరమ్మతులకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు కమిషనర్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులకు తెలిసేలా ఒక ప్రైవేటు ఏజెన్సీ రూపొందించిన యాప్‌కు బిల్లు చెల్లించాలని ప్రతిపాదించినట్టు తెలిసింది. ఇటీవల మెకానికల్ విభాగంపై కమిషనర్ సమీక్ష నిర్వహించినపుడు ఈ యాప్‌పై సూచించినట్టు చెబుతున్నారు. గతంలో 'ఇంట్రోల్యాబ్స్' అనే సంస్థ అభివృద్ధిచేసిన యాప్‌ను వాహన రిపేర్లను ట్రాకింగ్ చేయడానికి వినియోగించేవారు. అందుకోసం ఏజెన్సీకి జీవీఎంసీ నుంచి నెలకు రూ.70 వేలు చెల్లించేవారు. గత ఆరు నెలలుగా ఆ యాప్ పనిచేయడంలేదు. తాజాగా అదే యాప్ సేవలను వినియోగించుకుంటే పనిచేయని ఆరునెలలకు బిల్లు పెట్టించి కొట్టేయవచ్చని కమిషనర్ వద్ద ప్రస్తావించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మెకానికల్ విభాగంలో అనుభవం, నైపుణ్యం ఉన్న ఇంజనీర్లుండగా, ప్రైవేటు వ్యక్తికి నియమించాల్సిన అవసరమేమిటని ఆ విభాగం అధికారులు ప్రశ్నిస్తున్నారు.



## గోవా గవర్నర్‌ను అశోక్ గజపతిరాజును కలిసిన ఎంపీ అంబికా

**అనంతపురం ఆగస్టు 04 నవభూమి:** న్యూ ఢిల్లీలో ఇటీవల గోవా గవర్నర్ గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతి రాజు ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబి కా లక్ష్మీనారాయణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గవర్నర్ అశోక్ గజపతి రాజుకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా గవర్నర్ అశోక్ గజపతిరాజుకు అభినందనలు తెలిపారు.

